పతకాలు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

అథ్లెటిక్స్‌లో ఏబీవీ విద్యార్థులకు బంగారు పతకాలు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21 : వరంగల్ నిట్‌లో ఇటీవల నిర్వహించిన కేయూ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో జనగామ ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల విద్యార్థులు నలుగురు బంగారు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1500 మీటర్ల పరుగు పందెం పోటీల్లో జీ ఉదయ్‌కిరణ్ (బీఏ ద్వితీయ), 400మీటర్ల పరుగు పోటీలో జీ చరణ్ (బీఎస్సీ తృతీయ), బీ పవన్ (బీకామ్ ద్వితీయ) బన్నీ (బీఏ ప్రథమ) బంగారు పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. కాగా, ఈ నెల 26న భువనేశ్వర్‌లో జరిగే ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల అథ్లెటిక్స్ 1500 మీటర్ల పరుగు పందెం పోటీలో జీ ఉదయ్‌కిరణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్, ఏవో ఎండీ సులేమాన్, పీడీ డాక్టర్ టీ కల్యాణి పాల్గొన్నారు.

ఘనంగా సీబీఐ ఆవిర్భావ దినోత్సవం

బచ్చన్నపేట, డిసెంబర్ 21 : మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో బ్యాంకు ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ యుగంధర్, రమేశ్, అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసర్ అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి GONE SUJATHA, W/O. RAMESH, గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

The Plot is situated at Yeshwanthapur Village, within the limits of Yeshwanthapur Gram Panchayath, Jangaon Revenue Mandal, Jangaon District, within the Jurisdiction of Joint Sub-Registrar-5, Jangaon District. Survey No. 97/6, 97/7, 98/7, 97/12, 98/12, 97/13, 98/13, 97/16, 97/17, 97/18, 98/18, 98/14, 98/16, 98/17, 97/3/1, 97/11, 97/5, 97/1, 98/1, 97/1/3, 98/1/3, 97/1/4, 98/1/4, 97/1, 98/1, 97/1/3/A, 98/1/3/A, 94/15, 98/15, 98/5, 98/6, 98/7, 97/4 and 98/4, Plot No. 300, Extent 150.00 Sq.Yards equivalent to. 125.40 Sq.Mtrs., Boundaries: East: Plot No. 305, West: 30' wide Road, North: Plot No. 299, South: Plot No. 301.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి గొల్లపల్లి శ్రీవాణి, భర్త: గొల్లపల్లి నర్సయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

శామీర్‌పేట రెవిన్యూ గ్రామము: సర్వే నెం. 247/C మిం.లే., ప్లాటు నెం. 30 మిం.లే., 31 మిం.లే., 32 మిం.లే., క్రయ పర్చిన విస్తీర్ణము: 214.31 చ.గ.లు దీనికి సరియగు 179.16 చ.మీ.లు హద్దులు: ప్లాటు నెం. 30, 31, 32 మిం.లే., పడమర: మహ్మద్ ఇలియాస్ మరియు ఇతరుల ప్లాటు నెం. 30, 31, 32 మిం.లే., ఉత్తరము: ప్లాటు నెం. 29, దక్షిణము: 50 ఫీట్ల వెడల్పు రోడ్డు హద్దులుగా గల ప్లాటు శామీర్ పేట రెవిన్యూ గ్రామము, శామీర్‌పేట గ్రామ పంచాయితీ, జనగామ మండలం, జనగామ జిల్లా, సబ్-రిజిస్ట్రారు జనగామ, జిల్లా రిజిస్ట్రారు: వరంగల్ పరిధిలో కలదు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

మున్సిపల్ కార్యాలయంలో

అదనపు కలెక్టర్ తనిఖీ

జనగామ, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : జనగామ పురపాలక సంఘం కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, విభాగాల్లో ఫైళ్లను తనిఖీ చేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ సరఫరా, ప్రజా ఆరోగ్యంపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురపాలక సంఘం పరిధిలోని ప్రతి ఇంటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌర సేవలు అందించాలని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ బీ చంద్రమౌళిని ఆదేశించారు. కార్యక్రమంలో జనగామ పురపాలక సంఘం చైర్‌పర్సన్ పోకల జమునా లింగయ్య పాల్గొన్నారు.

'బీఎల్‌వోలు ఓటరు జాబితాను తీర్చిదిద్దాలి'

బచ్చన్నపేట, డిసెంబర్ 21 : మండలంలోని అన్ని గ్రామాల బీఎల్‌వోలు ఓటరు జాబితాను పకడ్బందీగా తీర్చిదిద్దాలని బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీ ఎన్నికలు పూర్తయ్యేదాక బీఎల్‌వోలు అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో డీటీ ఖాసీం, సీనియర్ అసిస్టెంట్ సుమన్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

లింగాలఘనపురం, డిసెంబర్ 21 : మండల కేంద్రంలో లేబర్ కమిషన్ ఆ ధ్వర్యంలో, సీఎస్‌సీ సహకారంతో గు రువారం లేబర్‌కార్డు కలిగిన వారికి ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 260మందికి ఉచితంగా బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త నమూనాలు సేకరించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సీఎస్‌సీ జిల్లా కోఆర్డినేటర్ సుమన్, క్యాంపు కోఆర్డినేటర్, అఫరద్, రేణుక, ప్రకాశ్, వినోద్, రాము, సందీప్ పాల్గొన్నారు.

'వాహనదారులు హెల్మెట్లు ధరించాలి'

రఘునాథపల్లి, డిసెంబర్ 21 : ద్వి చక్ర వాహనం కలిగిన ప్రతి ఒక్కరూ త ప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నా రు. మండలకేంద్రంలోని తన కార్యాలయ ఆవరణలో పాత్రికేయులకు స్థా నిక ఎస్సై రఘుపతితో కలిసి గురువా రం హెల్మెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు మేకల రవీందర్, బంద రవీందర్, సుంకరి శ్రీనివాస్, రమణాకర్, మోదుగు శ్రీనివాస్, రాసమల్ల రాజు, కొలుపు ల రవి, యాకస్వామి, పుల్ల రవి, చింత కింది కృష్ణమూర్తి, ఎండీ దస్తగిరి, శివరామ్, అజిత్ పాల్గొన్నారు.

రేపు వల్మిడి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

పాలకుర్తి, డిసెంబర్ 21 : మరో భద్రాద్రిగా విరాజిల్లుతున్న పాలకుర్తి మండలం వల్మిడి ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శనివారం వైకుంఠ ద్వార దర్శనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేశారు. దీంతో నిత్యం భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే, రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి పుట్టిన ఊరుగా ప్రసిద్ధి చెందిన వాల్మీకి పురం కాలక్రమేణా వల్మిడిగా మారి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★ఉ: 6 గం.ల నుండి మ: 12 గం.ల వరకు బైక్ ద్వారా గ్రామాల్లో తిరిగి శ్రీ విజయలక్ష్మి వెజ్ & నాన్ వెజ్ పచ్చళ్ళు అమ్మటం ద్వారా నెలకు 30 వేలు ఆపైన ఆదాయం వస్తుంది. బైక్ తప్పనిసరి. సంప్ర: 8143909459.
NTW-322883

WANTED

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

CHANGE OF NAME

I, VYDEHI W/o DOMA ADI REDDY, R/o. H.No. 1-9-1285/A/11, Vidyuthnagar, Road No. 5, Hunter Road, near Vishnupriya garden, Hanmakonda, shall henceforth be known as RAI VYDEHI, W/o. DOMA ADI REDDY.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో సామర్థ్యం కలిగి ఉండాలి

కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పరీక్షిస్తున్న కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21 : విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో సామర్థ్యం కలిగి ఉండాలని జనగామ కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కనీస అభ్యసనా సామర్థ్యాలు సాధించడానికి విద్యాశాఖ అమలు చేస్తున్న ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల అమలు తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో కలిగి ఉన్న విద్యా సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ తరగతి గది బోధనలో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలు కల్పించడానికి దృశ్య మాధ్యమాలు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డును తరచుగా ఉపాధ్యాయులు ఉపయోగించాలన్నారు. దీంతో విద్యార్థుల్లో అవగాహన మెరుగవుతుందని కలెక్టర్ తెలిపారు. వచ్చే పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులంతా ఉత్తీర్ణులు కావడానికి సరైన ప్రణాళికతో వారిని సంసిద్ధులు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో డీఈవో కే రాము, ఏఎంవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి'

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 21 : డివిజన్ కేంద్రంలోని బాలికల హైస్కూల్ ఆవరణలో మినీ క్రిస్మస్ వేడుకలకు అనుమతి ఇచ్చిన హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని బజరంగ్‌దళ్ నాయకులు గురువారం స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో క్రిస్మస్ వేడుకలకు ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాగా, పై అధికారుల అనుమతి మేరకే వేడుకలకు పర్మిషన్ ఇచ్చినట్లు హెచ్‌ఎం శారోని తెలిపారు. విషయాన్ని ఎస్‌ఎంసీ చైర్మన్ బోసు శివకు కూడా తెలిపినట్లు చెప్పారు. నాయకులు వేణు, కే సదానందాచారి, గోనెల రమేశ్, రామకృష్ణ, నీల అనిల్, కే రాకేశ్ పాల్గొన్నారు.

జడ్పీచైర్మన్ 'పాగాల' మృతికి మండల సభ సంతాపం

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సభ వాయిదా

జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మృతికి మౌనం పాటిస్తున్న మండల సభ

లింగాలఘనపురం, డిసెంబర్ 21 : జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అకాల మృతికి మండల సభ సంతాపం తెలిపింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం మండల సభ జరిగింది. అయితే, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. అనంతరం పాగాల సంపత్‌రెడ్డి మృతికి సంతాపం ప్రకటించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. సమావేశంలో ఎంపీటీసీలు తీగల సిద్ధుగౌడ్, కేమిడి భిక్షపతి, గుగ్గిళ్ల నర్సయ్య, కోఆప్షన్‌మెంబర్ ఎండీ జానీమియా, సర్పంచ్‌లు కత్తుల శ్రీపాల్‌రెడ్డి, బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, చౌదరపల్లి శ్వేతాపూర్ణచందర్, సాదం విజయామనోహర్, బొళ్ల సత్యనారాయణ, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎంపీవో మల్లికార్జున్, ఏవో వెంకటేశ్వర్లు, డాక్టర్లు అనిత, కరుణాకర్‌రాజు, సూపరింటెండెంట్ సీతారామనాయుడు, ఏపీఎం శంకరయ్య, ఏఈలు శ్రీ నివాస్, శంకరయ్య, రోహిణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, సావిత్రి, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, బొట్ల శంకర్, శ్రీకాంత్, నాగరాజు, క్రాంతి పాల్గొన్నారు.

తిమ్మంపేట గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్

పంచాయతీ సిబ్బందికి సన్మానం

జఫర్‌గఢ్, డిసెంబర్ 21 : జఫర్‌గఢ్ జడ్పీటీసీ ఇల్లందుల బేబీశ్రీనివాస్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని తిమ్మంపేట పంచాయతీ సిబ్బందిని, వాచర్లను ఆయన జ్ఞాపికలు, శాలువాలతో గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంద మల్లేశం, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, వార్డు సభ్యులు స్వామి, మండల ప్రభాకర్, టీ రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ నాగరాజు, మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పీ శ్రీనివాస్, ఎస్‌ఎంసీ చైర్మన్ మాధవులు, ఇల్లందుల విజయ్, శ్రీకాంత్, రాజేందర్, అనిల్, జాన్‌బన్నీ, కృప, కుమార్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సు ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

ప్రమాదానికి గురైన మహిళ

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 21 : రోడ్డు దాటుతున్న మహిళను స్కూల్ బస్సు ఢీకొనగా ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామ పంచాయతీ వర్కర్‌గా పని చేస్తున్న పట్ల రేణుక స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో ఉన్న తన బిడ్డకు గురువారం ఉదయం టిఫిన్ తీసుకుని వస్తోంది. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సమీపంలో రోడ్డు దాటుతుండగా ఆమెను ఓయాసిస్ పాఠశాలకు చెందిన బస్సు ఢీకొట్టింది. దీంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వరంగల్‌లోని దవాఖానకు తరలించారు. బాధితురాలి తమ్ముడు యాకయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాలిటెక్నిక్ కాలేజీలో జిల్లాస్థాయి టెక్ ఫెస్ట్

మోడల్ లైన్ సిటి ఎగ్జిబిట్‌ను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ పోచయ్య, న్యాయ నిర్ణేతలు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 21 : స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా స్థాయి సృజన టెక్ ఫెస్ట్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జీ పోచయ్య తెలిపారు. ఒక్కో కాలేజీ నుంచి ఆరుగురు విద్యార్థులు పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. మిషన్ భగీరథ డీఈ అనిల్‌యాదవ్, ఎస్‌ఆర్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ కే రాజు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. మొదటి బహుమతి వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు, రెండో బహుమతి చేర్యాల కాలేజీకి, మూడో బహుమతి వరంగల్ ఉమెన్ కళాశాలకు, నాలుగో బహుమతి స్టేషన్‌ఘన్‌పూర్ పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చినట్లు పోచయ్య తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్‌చార్జి కే నవీన్ కుమార్, బీవీవీఎస్ రామకృష్ణ, ఎం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రేపు జిల్లాలో ఆటోల బంద్

రైల్వేస్టేషన్ నుంచి చౌరస్తా వరకు నిరసన ర్యాలీ

జనగామ, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యంతో రోడ్డున పడ్డ తమ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా వ్యాప్తంగా ఆటోల బంద్ పాటిస్తున్నట్లు ఆటో డ్రైవర్ల యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జేరుపోతుల కుమార్ తెలిపారు. గురువారం అసోసియేషన్ పాలకుర్తి మండల అధ్యక్షుడు లావుడ్యా భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద ఆటోల బంద్, నిరసన ర్యాలీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం వల్ల తెలంగాణలో రవాణా రంగం కుదేలైందన్నారు. బతుకుదెరువు కోల్పోయి ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారన్నారు. తెలంగాణలో ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే డిమాండ్‌తో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఆటోల బంద్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆటోలతో నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని మండలాల డ్రైవర్లు తమ ఆటోలతో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మైస్కర్ నాగరాజు, సింహాద్రి సోమన్న, శేఖర్, భిక్షపతి, పరశురాములు, నల్ల రమేశ్ పాల్గొన్నారు



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఆటోడ్రైవర్ల సంఘం ప్రతినిధులు

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఎస్సై ప్రవీణ్

క్రీడలతో క్రమశిక్షణ

లింగాలఘనపురం, డిసెంబర్ 21 : క్రీడలతో యువతకు క్రమశిక్షణ, మానసికోల్లాసం చేకూరుతుందని ఎస్సై ప్రవీణ్ అన్నారు. మండలంలోని నెల్లుట్ల బైపాస్‌రోడ్డుపై చేపట్టిన జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలను ఎస్సై జెండా ఊపి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు శుక్రవారం నుంచి 24వరకు సిద్దిపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోయేషన్ సెక్రటరీ కైలాస్‌యాదవ్, జనగామ జిల్లా అధ్యక్షుడు ఇట్యాల శ్రీనివాస్, జన్ను సారంగపాణి, పీఈటీ రవి పాల్గొన్నారు.

విద్యార్థినికి కణతి ఆపరేషన్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21 : జనగామ జిల్లా రఘునాథపల్లి కేజీబీవీలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని నవ్యకు కణతి (కిలాయిడ్)ని గుర్తించి జిల్లా ప్రభుత్వ ప్రధాన దవాఖానలో చేర్పించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య (ఆర్‌బీఎస్‌కే) కార్యక్రమంలో భాగంగా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించినట్లు గురువారం డీఎంహెచ్‌వో డాక్టర్ చేపూరి ప్రశాంత్ తెలిపారు. ఇటీవల జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ భాస్కర్, ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి డాక్టర్ డాక్టర్ శ్రీవాణి, ఫార్మాసిస్ట్ సాయి కుమార్, సిబ్బంది సరిత పాల్గొన్నారు.

'నర్సరీల నిర్వహణ చేపట్టాలి'

దేవరుప్పుల, డిసెంబర్ 21 : వచ్చే హరితహారానికి మొక్కలు అందించేందుకు గ్రామపంచాయతీలు నర్సరీల నిర్వహణ చేపట్టాలని ఎంపీడీవో ఉమామహేశ్వర్ అన్నారు. మండలంలోని గొల్లపల్లి, మన్పహాడ్, దేవరుప్పుల గ్రామాల్లో గురువారం ఉపాధిహామీ ఉద్యోగులతో కలిసి పర్యటించిన ఎంపీడీవో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, వననర్సరీల సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. వ్యవసాయ పనుల నేపథ్యంలో కనీసం ఒక్కో ఊరిలో 50మందికి ఉపాధి హామీ పని కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

'సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి'

పాలకుర్తి, డిసెంబర్ 21 : గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 15న ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు కునుసోత్ ప్రవీణ్‌నాయక్ కోరారు. గురువారం రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలను గిరిజనులు ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ధరావత్ గౌరియా, భూక్యా యాకూబ్, హరిసింగ్, సురేశ్‌బాబు పాల్గొన్నారు.

యేసుక్రీస్తు లోక రక్షకుడు

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21 : యేసుక్రీస్తు లోక రక్షకుడు అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ ఇన్‌స్టిట్యూట్‌లో కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా రాజయ్య హాజరై కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో ఏసీటీసీ ప్రొఫెసర్ వై రాజేంద్ర ప్రసాద్, హెచ్‌ఎం బాలనర్సమ్మ, టీచర్లు బక్క సుమలత, జయశీల, నవనీత స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కార్మెల్ కాన్వెంట్‌లో..

పాలకుర్తి రూరల్ : మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఫాదర్ రాజారెడ్డి, హెచ్‌ఎం సిస్టర్ లిజ్‌బేత్‌ల ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కస్తూర్బా విద్యాలయం ఎస్‌వో నవీన, కార్మెల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి మదర్ జీయో, సీనా, సౌమ్య, బ్లేసీ, మల్‌రేట్, కీర్తన పాల్గొన్నారు.

ముగిసిన పగటివేష కళాకారుల ప్రదర్శనలు

ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

లింగాలఘనపురం, డిసెంబర్ 21 : మండల కేంద్రంలో పగటివేష కళాకారులు చేపట్టిన ప్రదర్శనలు గురువారంతో ముగిశాయి. తొర్రూరుకు చెందిన కళాకారులు నాలుగు రోజులుగా వివిధ రకాల ప్రదర్శనలు ఇచ్చారు. చివరి రోజు భేతాళకళ ప్రదర్శన చేపట్టారు. ప్రధాన వీధుల గుండా తిరుగుతూ తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు, వ్యాపారులు, దాతల నుండి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాదం విజయామనోహర్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, ఉపసర్పంచ్ కేమిడి కవితావెంకటేశ్, విండో చైర్మన్ మల్గ శ్రీశైలం, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, మండల మాజీ అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, నాయకులు కేమిడి యాదగిరి, ఎడ్ల రాజు, లింగాల వెంకటేశ్, ఎండీ జానీమియా, లింగాల ప్రభాకర్, వేముల శ్రీనివాస్, బాల్నె సత్యనారాయణ పాల్గొన్నారు. కాగా, పగటివేష కళాకారులు కందుకూరి గంగయ్య, సిరిబాటి యాదగిరి, కందుకూరి యాకయ్య, కందుకూరి రమేశ్, కందుకూరి ప్రసాద్, కందుకూరి శివ, సిరిబాటి మహేందర్ ప్రదర్శనలిచ్చారు.

రేపు ప్రీ లోక్ అదాలత్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21 : జనగామ జిల్లా కోర్టు ఆవరణలో ఈ నెల 30న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం జరిగే ప్రీ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ జిల్లా చైర్మన్ డీ రవీంద్రశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, న్యూసెన్స్, చీటింగ్, పిటీ, యాక్సిడెంట్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

చిల్పూరు, డిసెంబర్ 21 : కరుణాపురంలో జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం డీసీఎం వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ధర్మసాగర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన దేవర రాజు(50) కరుణాపురం చౌరస్తాలో స్కూటీపై వస్తుండగా హనుమకొండ నుంచి హైదరాబాద్ వెళ్తున్న డీసీఎం వాహనం ఢీకొట్టింది. దీంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపారు.

గణితంపై సాంస్కృతిక ప్రదర్శనిస్తున్న విద్యార్థులు

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21 : శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ ఫాదర్ ఎస్ మరియ జోసెఫ్ హాజరై రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మరియ జోసెఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నిత్యజీవితంలో గణితం ఒక భాగమై ఉందన్నారు. కాగా, గణితం ప్రాముఖ్యతను తెలిపేలా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోకు ఉపేందర్‌రెడ్డి, రాజశేఖర్, భిక్షమాచారి, రాంబాబు, విజయ్ కుమార్, విజయలక్ష్మి, విజయ, కృష్ణవేణి, నీలిమ మేరీ, హుమేరానాజ్ తదితరులు పాల్గొన్నారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేదీ: 29.12.2023 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల** వరకు ఆయా శాఖలలో బహిరంగ వేలం వేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖ పేరు	ఖాతా నెంబరు	రుణగ్రహీత పేరు
బయ్యారం	73196142416	కొండ్ మహేశ్వరి, కోట ఇరుసులాపురం, బయ్యారం, మహబూబాబాద్
బుధరావుపేట	73196238120	కొంకటి సుధాకర్, ఖానాపూర్, ధర్మారావుపేట, వరంగల్
బుధరావుపేట	73196979418	యాఖబీ షేక్, ఇం.నెం.4-59, బుధరావు పేట్, ఖానాపూర్, వరంగల్
బుధరావుపేట	73189063155	యాకస్వామి బోయిన, ఇం.నెం.5-57, ఖానాపూర్, బుధరావుపేట, వరంగల్
బుధరావుపేట	73206671281	యాకన్న చల్లా, ఇం.నెం.5-161 1/1, బుధరావుపేట, ఖానాపూర్, వరంగల్
మల్లంపల్లి	73196243276	గుగులోత్ భోజ్యా, చంద్రుతాండ, ములుగు
మండపల్లి	73198854090	S. రాజేశ్వర రావు, శివాజీ నగర్, దుగ్గొండి, వరంగల్
మండపల్లి	73207613705	హెచ్. భిక్షపతి, ఇం.నెం.4-70/5, నాచినపల్లి, దుగ్గొండి, వరంగల్
మండపల్లి	73206602013	ఊరుగంటి వీరభద్రయ్య, నాచినపల్లి, దుగ్గొండి, వరంగల్
రంగసాయిపేట్	73204390949	ముత్యాల సమ్మయ్య, పాపయ్యపేట, చెన్నారావుపేట, వరంగల్
రాయపర్తి	73195646775	జటోత్ సునీత, పన్యా నాయక్ తండా, మురిపిరాల, రాయపర్తి, వరంగల్

షరతులు: 1) ఖాతాదారుల్లో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద **రూ.10,000/-లు తేదీ: 29.12.2023 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 ని॥లలోపు** పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు ఆయా శాఖాధిపతులను బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 21.12.2023 సం/- రీజనల్ మేనేజర్